క్లుప్తంగా

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చాకిరాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యాతాకుల వీరస్వామి, ఉపసర్పంచ్ చిత్తలూరి రవి, ఎంపీటీసీ ఎర్ర లింగారెడ్డి, డాక్టర్ అనిత, మాజీ సర్పంచ్ మొగలగాని వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మే డేను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

నేరేడుచర్ల : మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని అరిబండి భవనంలో నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రాంమ్మూర్తి, సైదులు, మస్తాన్, శ్రీను, హుస్సేన్, ఎస్‌కే జానీ, అంజి, శ్రీను, రాంబాబు, సైదులు తదితరులున్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ సురేష్‌యాదవ్

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని రేవూరు రోడ్డులో శ్రీరామదూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్‌ఐ సురేష్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ, రాగిజావ వంటివి అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, శంకరాచారి, శ్రీదేవి, భవానీ, కోటిరెడ్డి, శంకర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డి ఆదర్శప్రాయుడు



వీరారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న క్లబ్ కార్యవర్గ సభ్యులు

కోదాడఅర్బన్ : కేఆర్‌ఆర్ కళాశాల మాజీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, పబ్లిక్‌క్లబ్ శాశ్వత సభ్యుడు దేవరపల్లి వీరారెడ్డి ఆదర్శప్రాయుడని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు వక్కవంతుల నాగార్జున అన్నారు. మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన వీరారెడ్డి సంస్మరణ సభలో పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, ఇతర సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. వీరారెడ్డి మృతి విద్యారంగంతో పాటు పబ్లిక్‌క్లబ్‌కు తీరని లోటన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వల్లూరి రామారెడ్డి, సభ్యులు సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, కరుణాకర్, రాంబాబు, సీతారాంరెడ్డి, హరిబాబు పాల్గొన్నారు.

అర్హులైన గీత కార్మికులకు గుర్తింపు కార్డులు



ట్యాడీ టెస్ట్ నిర్వహిస్తున్న ఎక్సైజ్ ఎస్‌ఐ దివ్య

హుజూర్‌నగర్ : అర్హులైన ప్రతి గీత కార్మికుడికి గుర్తింపు కార్డు మంజూరు చేస్తామని ఎక్సైజ్ ఎస్‌ఐ దివ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయం వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు గుర్తింపు కార్డుల మంజూరుకు ట్యాడీ టాపింగ్ టెస్టింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సొసైటీ గుర్తింపు కార్డు ఉండడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ వల్లపుదాసు కృష్ణగౌడ్, పెద్దగౌడ్లు బి.చిన్నవెంకటేశ్వర్లు, టి.ఉపేందర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, గీత కార్మికులు పాల్గొన్నారు.

ఊరూరా గులాబీ జెండా రెపరెపలు

హుజూర్‌నగర్ : పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డితో పాటు బీఆర్‌ఎస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ర్యాలీగా హుజూర్‌నగర్‌లో జరిగే సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రామచంద్రయ్య, కృష్ణంరాజు, పఠాన్‌షఫీఖాన్, నవీన్‌నాయక్, రామారావు, జాల కిరణ్, లక్ష్మీనరసింహరాజు, సుధాకర్‌రెడ్డి, నాగయ్యయాదవ్ తదితరులున్నారు.

మునగాల : మండల కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆ పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ జెండాలను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొండా సైదులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, కార్యదర్శి బడేటి చంద్రయ్య, ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బాణాల కవిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : జెండాను ఆవిష్కరిస్తున్న పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి



కోదాడరూరల్ : దోరకుంటలో..

గరిడేపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ 22వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలను ఎగురవేశారు. అదే విధంగా హుజూర్‌నగర్‌లో జరిగే పార్టీ ప్లీనరీ సమావేశానికి తరలివెళ్లారు. ఆయా గ్రామాల్లో జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి, జోగు అరవింద్‌రెడ్డి, త్రిపురం సీతారాంరెడ్డి, కడియం స్వప్న, కృష్ణ, శ్రీహరి, సైదులు, వీరయ్య, సైదాబి, రాజమహ్మద్ తదితరులున్నారు.

కోదాడరూరల్ : బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని పలువురు ఆ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం బీఆర్‌ఎస్ ఆవిర్భావం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆ పార్టీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. తొలి, మలి దశ ఉద్యమాల్లో ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణగా మార్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అనంతరం పట్టణంలో జరిగిన ప్లీనరీకి భారీగా తరలివెళ్లారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, శంకరశెట్టి కోటేశ్వరరావు, గడిపుడి శ్రీకాంత్, దొంగల లక్ష్మీనారాయణ, సాధినేని అప్పారావు, ధరావత్ బాబ్జీ, దాసరి వీరబాబు తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, కౌన్సిలర్లు బాషా, అలక సరిత, తాళ్లూరి సాయి, నాగవేణి, నాయకులు మార్కండేయ్య, రమేష్‌బాబు, సైదులు, కళావతి, నాయకులు తదితరులున్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు గ్రామగ్రామాన బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేశారు.



గరిడేపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



మఠంపల్లిలో జెండా ఎగురవేస్తున్న శ్రీనివాసరెడ్డి



మోతె : జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



మునగాలలో..



చిలుకూరులో..



నడిగూడెం : చాకిరాలలో..

ధాన్యం కొనుగోలు చేయాలని ఆర్డీఓకు వినతి

నడిగూడెం : మండలంలోని త్రిపురవరంలో నడిగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మంగళవారం కోదాడ ఆర్డీఓ కిశోర్‌కుమార్‌కు ఆ గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతులు నవీన్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, శ్రీకాంత్, వెంకటరెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, మౌలానా, నాగమణి, జోగయ్య, భవానీ ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

మేళ్లచెరువు : సిమెంట్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రామాపురంలో నిర్వహించిన సీఐటీయూ సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ కార్మికుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో కాంతారావు, ప్రకాశ్, లక్ష్మయ్య, శ్రీను, సైదయ్య, అంకారావు, వీరబాబు పాల్గొన్నారు.

ఘనంగా శంకరాచార్య జయంతి

కోదాడఅర్బన్ : పట్టణంలోని రామాలయం వద్ద శ్రీరామరక్ష సోషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదిశంకరాచార్యుల తిరునక్షత్రం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామరక్ష సోషల్ సర్వీసెస్ జిల్లా అధ్యక్షుడు ముడుంబై సారిక రఘువరన్ ఆచార్యులు, అర్చకుల బృందం ఆధ్వర్యంలో శంకరాచార్య చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ, గాయత్రిప్రసాద్, వెంకట లక్ష్మీనర్సింహాచార్యులు, విష్ణుబొట్ల హరిప్రసాద్, రామాలయ అధ్యక్షుడు గరిడేపల్లి లక్ష్మణ్‌రావు, పందిరి సత్యనారాయణ, గాదంశెట్టి శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్‌ఎస్‌రావు, పలువురు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు దద్ధ్యోజనం, మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఆర్థికసాయం అందజేత

చిలుకూరు : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ మదర్‌సాహెబ్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆర్‌ఎంపీల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు.

దేవాలయాలకు పూర్వవైభవం తీసుకురావాలి

హుజూర్‌నగర్‌రూరల్ : దేవాలయాలకు అర్చకులు పూర్వవైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని గోపాలపురం ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చీకూరి రాజారావు, ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ చీకూరి సోమయ్య, భక్తులు, అర్చకులు తదితరులు ఉన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులే

హుజూర్‌నగర్ : ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసేది జర్నలిస్టులేనని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన సందర్భంగా మంగళవారం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సూచనలు, మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, పి.శ్రీనివాసు, శ్రీనివాసచారి, కె.రామనాథం, వెంకటరెడ్డి, అంజయ్య, ఆర్‌పీ.రామ్‌రెడ్డి, జానీపాషా, రాజు, శ్రీనివాసు, రామకృష్ణ, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఎమ్మెల్యే సైదిరెడ్డిని సన్మానిస్తున్న జర్నలిస్టులు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 4వ వార్డులో రూ.15లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్ నాగేశ్వరరావు, నాయకులు తదితరులు ఉన్నారు.

కార్మికులకు పోరాటమే ఆయుధం

హుజూర్‌నగర్ : కార్మికులకు పోరాటమే ఆయుధమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మే డే వేడుకల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులకు పోరాటమే ఆయుధమని పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని అన్నారు. సంపదను సృష్టించడంలో మహోన్నత పాత్ర కార్మికులదేనని, మే డే ర్యాలీలో అన్ని వర్గాల కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పాలకూరి బాబు, నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, జెట్టి ప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, సత్యానందం, జానయ్య, పాపారావు, బక్కయ్య, లక్ష్మీనారాయణ, బాలేశ్వరి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

సంక్షిప్త సమాచారం

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

నేరేడుచర్ల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని చిల్లేపల్లిలో ఇంటింటికి సీపీఐ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సత్యం, అంజయ్య, శ్రీను, వెంకన్న, పుట్టయ్య, కోటమ్మ, శ్రీనివాస్ తదితరులున్నారు.

కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు

హుజూర్‌నగర్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సీఐటీయూ అనుబంధ సంఘాల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులైన కార్మికులకు ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. మే డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీహెచ్ పర్వతాలు, ఎం శ్రీను, తిరపతయ్య, జానకిరాముడు, గోవింద్, సీతయ్య, శ్రీను, రవి, వీరబాబు, రాధ, వెంకటమ్మ, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేసిన కార్యదర్శులు

చిలుకూరు : పంచాయతీ జూనియర్ కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తైనా నేటి వరకు తమను రెగ్యులరైజ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 28నుంచి సమ్మె చేపట్టనున్నట్లు మంగళవారం మండల పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐకి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వరీకి వినతిపత్రం అందజేశారు. అనంతరం పలువురు పంచాయతీ జూనియర్ కార్యదర్శులు మాట్లాడారు. తమను రెగ్యులరైజ్ చేసేంతవరకు ప్రతిరోజూ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్యదర్శుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు అశోక్‌వర్మ, సారిక, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రామారావు, శోభన్‌బాబు, కార్తిక్, కవిత, నవీన్, అవినాష్‌రెడ్డి, అంజయ్య, ప్రవళిక, సౌమ్య, ఆకాంక్ష, రాము తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో తేజ విద్యార్థుల ప్రతిభ

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపారు. న్యూఢిల్లీకి చెందిన భారతీయ కళలు వారసత్వ సంస్థ ప్రచురించే యంగ్ ఇంటాక్ పత్రిక భారతీయగొప్ప శాస్త్రీయ కట్టాలు అనే అంశంపై విద్యార్థులకు మార్చి నెలలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో తేజవిద్యాలయానికి చెందిన 6వ తరగతి విద్యార్థులు సరికొండ దీక్షిత, మామిడి సాయి శ్రీరాం రాసిన రచనలు ఉత్తమ వ్యాసాలుగా యంగ్ ఇంటాక్ పత్రికలో ముద్రించినట్లు ప్రిన్సిపల్ ఉస్తేల రమాదేవి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంస్థ సర్టిఫికెట్లతో పాటు బహుమతులుగా పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు.

అభివృద్ధిపై విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్

- కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీలు
- హుజూర్‌నగర్‌లో పాల్గొన్న పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ భరత్‌కుమార్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- కోదాడలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



హుజూర్‌నగర్ : ప్లీనరీలో మాట్లాడుతున్న సోమ భరత్‌కుమార్ పక్కన ఎమ్మెల్యే సైదిరెడ్డి



కోదాడ : ప్లీనరీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

హుజూర్‌నగర్ : రాష్ట్రం అభివృద్ధిపై ఖచ్చితమైన ప్రణాళిక, విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ సోమ భరత్‌కుమార్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అధ్యక్షతన బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన రెండేళ్లలోనే రాష్ట్రం ఉన్న విద్యుత్ సమస్యలను అధిగమించి 24గంటల విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఖచ్చితమైన ప్రణాళికలను రూపొందించుకుని పనిచేస్తున్నట్లు తెలిపారు. కేవలం మూడున్నర ఏళ్లలో రూ.3,500 కోట్లతో అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లీనరీలో 25అంశాలపై చర్చించి తీర్మానాలు ఆమోదించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అర్చనరవి, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, వైస్‌చైర్మన్ జె.నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ డి.శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు డి.పద్మ రాంరెడ్డి, నియోజకవర్గంలోని పలువురు ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ మండల, గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ మహిళా, అనుబంధ సంఘాల నాయకులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోదాడ : పేదప్రజల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని పార్టీకి అండగా నిలిచేలా చూడాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాదవ్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీని గెలిపించి కేసీఆర్‌ను హ్యాట్రిక్‌గా సీఎం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో వచ్చేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజాక్షేత్రంలో వారిని ఎండగట్టాలని ఆయన వారు పిలుపునిచ్చారు. చిన్నచిన్న విషయాలను పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ప్లీనరీలో మూడు తీర్మానాలను ఆమోదించారు. అంతకు ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి ప్లీనరీని ఎమ్మెల్యే ప్రారంభించారు. సమావేశంలో పి.సత్యబాబు, చందునాగేశ్వరరావు, సుంకర అజయ్‌కుమార్, బజ్జూరి వెంకటరెడ్డి, కాసాని శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, శ్రీనివాస్‌గౌడ్, తొగరు రమేష్, గింజుపల్లి రమేష్, వేనేపల్లి వెంకటయ్య, రాయపూడి వెంకటనారాయణ, యాతాకుల జ్యోతి, కృష్ణకుమారి, పద్మ, రోజారమణి, లలిత, సూర్యారెడ్డి, సైదయ్య, శివాజీ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి



హుజూర్‌నగర్ రూరల్ : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

హుజూర్‌నగర్ రూరల్ : మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది నిర్వహించిన మలేరియా వ్యాధి నిర్మూలన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2030 నాటికి మలేరియా నిర్మూలనకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. వీధుల వెంట నీటినిల్వలు ఉన్న ప్రదేశాలలో దోమలు సంచరిస్తాయని, ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని, ఎయిర్ కూలర్లో ఎప్పటికప్పుడు నీటిని మార్చుకోవాలని, దోమ తెరలు ఎక్కువగా ఉపయోగించడంతో దోమల వల్ల వ్యాపించే వ్యాధులకు అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గజగంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి నాగిని మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, వైద్యసిబ్బంది తదితరులున్నారు.



నేరేడుచర్లలో ర్యాలీని నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ఆరోగ్య మహిళా కార్యక్రమం మహిళలకు వరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

అనంతగిరి : ఆరోగ్య మహిళా కార్యక్రమం మహిళలకు వరమని మండల వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం మండలంలోని త్రిపురవరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోగ్య, ఆశ కార్యకర్తలు గ్రామాల్లోని మహిళలకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, సిబ్బంది కళావతి, ఆరోగ్య, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామచంద్రమూర్తికి మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి



శ్రీరామచంద్రమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నడిగూడెం : మండల కేంద్రంలోని రాజావారి కోటలో ప్రముఖ చరిత్రకారుడు కుర్ర జితిన్‌బాబు తండ్రి శ్రీరామచంద్రమూర్తి ప్రథమ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, నడిగూడెం మాజీ సింగిల్‌విండో చైర్మన్ దేవబత్తిని సురేష్‌ప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, కాసాని వెంకటేశ్వర్లు, రఫీ, శ్రీను, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బంది ముందస్తు అరెస్టు

చిలుకూరు : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న పోల్ టూ పోల్ వర్కర్స్, ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే సమ్మెకు వెళ్లకుండా మంగళవారం స్థానిక సిబ్బందిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయినవారిలో సంఘం నాయకులు పిల్లుట్ల బ్రహ్మం, నెల్లూరి సతీష్, యాదగిరి, వీరస్వామి, రవి, శేఖర్ ఉన్నారు.